# ఘరానా మోసం

**-డి.స్వర్ణ శైలజ**

ఖరగ్‌పూర్ నుంచి బయల్దేరిన నీలాచల్ ఎక్స్‌ప్రెస్ ఇరవై ఆరు గంటల ప్రయాణం తరువాత రాత్రి పదకొండు గంటలకు న్యూఢిల్లీ స్టేషన్‌లో ఆగింది. మొట్టమొదటిసారిగా దేశ రాజధానిలో అడుగుపెట్టడం చాలా థ్రిల్లింగ్‌గా, చాలా చాలా ఆనందంగా ఉంది. మనస్సంతా ఎంతో ఉత్సాహంగా ఉంది. ఎన్నో ఏళ్ల కల, ఎన్నో రోజుల తపన ఈరోజు తీరింది. చిన్నప్పుడు నాలుగవ తరగతిలో మాకు ఢిల్లీ మీద పాఠం ఉండేది. సుందరం మాస్టారుగారు అక్కడ చారిత్రాత్మక స్థలాలను, ఆనాటి రాజరికపు కట్టుబాట్లను, వారి పరిపాలనా దక్షతను ఎంతో చక్కగా వివరించేవారు. ఆనాడే ఢిల్లీ చూడాలనే కోరిక బలంగా మనసులో నాటుకుపోయింది. పెరిగి పెద్దవుతున్నాను.

వయస్సుతోపాటు నా కోరిక కూడా బలంగా పెరగసాగింది. ఆగస్టు పదిహేనుకి, జనవరి 26కి దూరదర్శన్‌లో వచ్చే రకరకాల పెరేడ్స్, ప్రధానమంత్రి, రాష్ట్రపతి చేసే ప్రసంగాలు ఎంతో సరదాగా చూస్తాను. రోజుకు ఒక్కసారైనా ఢిల్లీ వెళ్తే బాగుండును అని అనుకుంటూ ఉండేవాడిని.

అయితే ఇంట్లో పెళ్లి కావాల్సిన ఇద్దరు అక్కలు, స్కూల్లో చదువుకుంటున్న ఇద్దరు తమ్ముళ్లు, నా చదువు... ఆర్థికంగా చాలా ఇబ్బందిగా ఉండేది. ఉన్న ఊరు తప్పించి బయట వూర్లు తిరగడం ఉండేదికాదు. అందుకే నా దృష్టంతా చదువుమీద, ఉద్యోగంమీద ఉండేది. డిగ్రీ పూర్తయిన వెంటనే స్టేట్ బ్యాంక్‌లో ఉద్యోగం వచ్చింది. నెలరోజులక్రితం రమ్యతో పెళ్లి కూడా అయింది.

"హనీమూన్‌కి ఎక్కడికి ప్లాన్ చేసుకున్నావు?" అని ఫ్రెండ్స్ అడిగితే మరేమీ ఆలోచించకుండా "ఢిల్లీ" అనేసాను.

రాజు, సాగర్ ఆ మాట విని పడీపడీ నవ్వారు.

"ఒరేయ్! కొత్త పెళ్లికొడుకా! పెళ్లయిన వెంటనే ఎవరైనా ఊటీ, కొడైకెనాల్, సిమ్లా వెళ్తారు. నువ్వేంట్రా రాజధానికి ప్రయాణం కట్టావు?" అని వేళాకోళం ఆడడం మొదలుపెట్టారు.

రమ్య మాత్రం "మీరెక్కడికి వెళ్దామంటే అక్కడికే వెళ్దాం" అంది.

అదే సమయంలో నా కొలీగ్ మదన్ బెనర్జి తన భార్యతో కలసి ఢిల్లీ వెళ్తున్నాడని తెలిసింది. ఎవరితోనైనా కలసి వెళ్తే సరదాగా ఉంటుంది అనిపించింది. మదన్‌తో మాట్లాడడం, వెంటనే నలుగురికి రిజర్వేషన్లు చేయించడం జరిగిపోయింది. మదన్ బెనర్జి బెంగాలీ. అయితే బెంగాలీ అనగానే తెల్లగా, పొడుగ్గా, అందంగా ఉంటాడని అనుకుంటే చాలా పొరపాటు. మనిషి నల్లగా, లావుగా, అయిదడుగుల పొడవు ఉంటాడు. అతని భార్య రియా బెనర్జి తెల్లగా, పొట్టిగా ఉంటుంది.

వారికి పెళ్లయి ఎనిమిది ఏళ్లయింది, పిల్లలు లేరు. సంవత్సరానికి ఒకసారి భార్యతో కలసి కొన్ని రోజులు ఏదైనా కొత్త ప్రదేశం తిరిగి వస్తాడు. సాధారణంగా బెంగాలీస్ ఎక్కువగా టూర్లు తిరగడానికి ఇష్టపడుతుంటారు. బట్టలకి, బంగారానికి ఎక్కువ ఖర్చు పెట్టకపోయినా టూర్ల కోసం మాత్రం సంతోషంగా ఖర్చు పెట్టేస్తారు. బెనర్జీ, అతని భార్య చాలా సరదా మనుషులు. కొత్త, పాత లేకుండా అందరితో చక్కగా కలసిపోతారు. అందుకే వాళ్లతో ప్రోగ్రామ్ పెట్టుకున్నాను. ఆవిడకి హిందీ సరిగ్గా రాదు. రమ్యకి బెంగాలీరాదు. చిన్న చిన్న తప్పులతో తను హిందీ మాట్లాడగలదు. ఈ ఇరవై ఆరు గంటల ప్రయాణంలో భాష మాకు పెద్ద సమస్య కాలేదు. వాళ్లిద్దరితో నేను బెంగాలీలో మాట్లాడుతుంటే రమ్య ఆసక్తిగా వింటుండేది. రమ్య మాత్రం ఆవిడతో బెంగాలీ, హిందీ మిక్స్ చేసి మాట్లాడేది.

కొత్తగా పెళ్లయినవాళ్లం. నేను, రమ్య తెలుగులో ఫ్రీగా మాట్లాడుకుంటున్నాము. వాళ్లిద్దరికీ తెలుగు ఒక్క ముక్క కూడా అర్థమవదు. వాళ్ల ముందు అలా ఫ్రీగా మాట్లాడుకోవడం భలే సరదాగా అనిపించింది. వాళ్లు రసగుల్లాలు, పూరీలు తీసుకువచ్చారు. మేము బొబ్బట్లు, పులిహోర పట్టుకొచ్చాము. మొత్తంమీద మేము నలుగురం ఈ ప్రయాణాన్ని బాగా ఎంజాయ్ చేసాము.

"రాజ్! టైమ్ పదకొండు దాటుతోంది. ఇప్పుడేం చేద్దాం" బెనర్జీ మాటలతో ఆలోచనల నుండి తేరుకుని చుట్టూ చూసాను. మంచు దట్టంగా కురుస్తోంది. పదడుగుల దూరంలో ఏముందో చూడడం కష్టంగా ఉంది. ఆ మంచుకి ప్లాట్‌ఫామ్ మీద లైటు వెలుతురు డిమ్‌గా ఉంది. స్వెటర్లు వేసుకున్నాము. షాల్స్ కప్పుకున్నాము, తలకి మఫ్లర్స్ చుట్టుకున్నాము. అయినా చలికి చేతివేళ్లు వణుకుతున్నాయి. ఫిబ్రవరి నెలలో ఇంత చలి వుంటుందని అస్సలు ఊహించలేదు.

మేము ఖరగ్‌పూర్ నుంచి కాళిబాడిలో రూమ్స్ బుక్ చేసుకున్నాము. సాధారణంగా ఢిల్లీకి టూరిస్టులుగా వెళ్లే బెంగాలీస్ అంతా కాళిబాడిలోనే రూమ్స్ తీసుకుంటారు. బిర్లామందిర్‌కి దగ్గర్లో బెంగాలీస్‌తో నిర్వహించబడుతోంది ఈ కాళిబాడి. మినిమమ్ రెంట్‌కి రూమ్స్ ఇస్తారు. ఢిల్లీ లాంటి మహానగరంలో హోటల్‌లో రూమ్ తీసుకుని ఉండడం చాలా ఖర్చుతో కూడుకున్న పని. అందుకే నేను, బెనర్జీ ఢిల్లీలో ఉండే మూడురోజులూ అందులో ఉండాలని నిర్ణయించుకున్నాము. రెండువారాలముందే ఎడ్వాన్స్‌గా రూమ్స్ బుక్ చేసేసాము. రేపు ఉదయం నుంచి మేము అందులో ఉండవచ్చు. ఆ రాత్రి నలుగురం స్టేషన్‌లోని వెయిటింగ్ రూమ్‌లో గడిపేసాము. ఉదయం అయిదుగంటలకి మా సామాన్లన్నీ తీసుకుని బయటకు వచ్చేసాము.

"ముందు మనం ఫోన్ చేసి కాళిబాడిలో రూమ్స్ మనకి ఎన్ని గంటలకి ఇస్తారో కనుక్కుంటే మంచిదికదా" అన్న రియాబెనర్జీ మాటలకి మేమంతా ఆలోచనలో పడ్డాము.

"ఆవిడ చెప్పింది బాగుంది. ఫోన్ చేసి వెళ్దాము" రమ్య సమర్థించింది.

చుట్టూ చూసాను. ఎక్కడా ఎస్‌టిడి బూత్ కనబడలేదు. సామాన్లకి ఆడవాళ్లని వదిలేసి ఫోన్ కోసం ఎక్కడికో వెళ్లడం మంచిది కాదనిపించింది. మేము ఇలా తర్జనభర్జన పడుతుంటే అంతవరకూ మా మాటలు వింటూ పక్కనే కూర్చున్న అరవై అయిదేళ్లకుపైగా వయస్సులో వున్న వృద్ధుడు

మా దగ్గరకు వచ్చాడు.

"మీకు రూమ్స్ కావాలా?" హిందీలో అడిగాడు.

వెంటనే బెనర్జీ "ఇక్కడ ఎస్‌టిడి బూత్ ఎక్కడ ఉంది? కొంచెం మేము ఫోను చేసుకోవాలి. ప్రస్తుతానికి మాకు రూమ్స్ అవసరంలేదు. కాళీబాడిలో బుక్ అయిపోయాయి" అన్నాడు.

"చూడండి సార్... ఇక్కడ దగ్గర్లో టెలిఫోన్ బూత్‌లేవీ లేవు. కనీసం పావుగంటైనా మీరు నడవాలి. అయితే మీకు నేనొక సహాయం మాత్రం చేయగలను. ఆ ఎదురుగా ఉండే హోటల్ మేనేజర్ నాకు బాగా తెలుసు. మీకు కావాలంటే అక్కడ నుంచి ఫోన్ చేసుకోవచ్చు. మేనేజర్‌తో నేను మాట్లాడతాను. ఎంత తెల్లారి ఆడవాళ్లతో ఇలా నిలబడడం క్షేమంకాదు. మీరు మొదటిసారి వచ్చినట్లున్నారు. పదండి" అన్నాడు ఆప్యాయంగా.

బెనర్జీవైపు చూసాను 'ఏం చేద్దాం' అన్నట్లు.

"సరే అలాగే చేద్దాం" బెనర్జీ అంగీకరించడంతో మా లగేజ్ అంతా పట్టుకుని రెండు నిముషాల దూరంలో వున్న హోటల్ చేతక్‌కి వెళ్లాము. బయట నుంచి చూస్తేనే తెలుస్తోంది అదొక త్రీస్టార్ హోటల్ అని. అత్యాధునికంగా డిజైన్ చేయబడి ఉంది. పోష్ కాలనీలో కట్టబడింది. రూమ్‌రెంట్స్ కూడా ఎక్కువే ఉండవచ్చు.



మమ్మల్ని చూసి ఒక వ్యక్తి వచ్చి గ్లాస్‌డోర్ లాక్ తీసాడు.

"మీరిక్కడే ఉండండి. నేను మాట్లాడి వస్తాను" లోపలకు వెళ్లాడు.

హాల్ చాలా విశాలంగా ఉంది. చాలా అందంగా కూడా ఉంది. ఒక మూలగా వేసి వున్న సోఫాల్లో ఆడవాళ్లిద్దరూ కూర్చున్నారు. రిసెప్షన్ కౌంటరు ఖాళీగా ఉంది. అంత తెల్లవారి ఎవరూ రూమ్స్ కోసం రారు కాబోలు. ఫోన్ ఎక్కడుందో కనిపించడంలేదు. ఒకవేళ లోపల ఎక్కడైనా పెట్టారేమో! రెండు నిముషాల తరువాత ఆ ముసలతను ఒక వ్యక్తిని తీసుకువచ్చాడు.

నల్లగా, లావుగా కొంచెం భీకరంగా ఉన్నాడు.

"ఫోన్ చేసుకుంటారా? అయితే ఇటు రండి" అతను రిసెప్షన్ కౌంటర్‌లోకి వెళ్లి కుర్చీలో కూర్చుని లోపల నుంచి ఫోన్ తీసి తన ముందు పెట్టుకున్నాడు. కౌంటర్ ఎత్తుగా ఉండడంతో ఫోన్ మాకు సరిగ్గా కనిపించడంలేదు. "నెంబర్ చెప్పండి" అన్నాడు హిందీలో మర్యాదగా.

నిద్రలో లేచి వచ్చి మాకోసం వచ్చిన అతన్ని చూస్తే చాలా ఆనందమేసింది. 'ఢిల్లీలో చాలా జాగ్రత్తగా ఉండాలోయ్. అడుగడుగునా మోసగాళ్లే ఉంటారు. అసలు అక్కడ ఎవర్నీ నమ్మకూడదు' అంటూ తెగ భయపెట్టేసారు. అయినా సిటీలో అందరూ చెడ్డవాళ్లే ఉండరుకదా. మంచీచెడూ అన్నది ఎక్కడైనా కలసి వుంటుంది. మనస్సులోనే నా స్నేహితులందర్నీ నానా తిట్లు తిట్టాను.

బెనర్జీ బేగ్‌లోంచి పాకెట్‌డైరీ తీసి కాళీబాడి నెంబర్ చెప్పాడు. అతను నెంబర్ డయల్ చేసి రిసీవర్ బెనర్జీకి అందించాడు. "సార్!రింగవుతోంది. మాట్లాడండి" అదే చిరునవ్వుతో అన్నాడు.

బెనర్జీ ఫోనులో మా పేర్లు, బుక్ చేసిన తేదీ మొదలైన వివరాలు చెబుతున్నాడు.

"కూర్చోండి సార్" మమ్మల్ని అక్కడికి తీసుకొచ్చిన ముసలాయన కుర్చీవేస్తూ అన్నాడు.

గంట నుంచి నిలబడి నిలబడి కాళ్లు పీకుతున్నాయి. వెంటనే కూర్చున్నాను.

"అదేమిటండీ అలా అంటారు. మేము ముందుగానే బుక్ చేసుకున్నాము. మా పేరు మీద బుక్ అయినట్లు లెటర్ కూడా వచ్చింది. ఇప్పుడు రూమ్ లేవంటారేమిటి?" బెనర్జీ బెంగాలీలో కాస్త గట్టిగానే అడుగుతున్నాడు. అవతలవారు చెప్పింది వింటున్న బెనర్జీ మొహంలో అసహనం చోటు చేసుకుంటోంది. నాకు విషయం చూచాయిగా అర్థమవుతోంది.రెండునిముషాలు మాట్లాడి ఫోన్ పెట్టేసాడు బెనర్జీ.

"ఏమైందండీ! రూమ్స్ ఎందుకు లేవంటున్నాడు? మనం రెండువారాల క్రితమేకదా బుక్ చేసుకున్నాము" బెనర్జీ భార్య అడుగుతోంది.

నేను నిలబడి బెనర్జీకి కుర్చీ ఇచ్చాను. ముసలాయన గ్లాసులో నీళ్లు తెచ్చి ఇచ్చాడు. అందుకుని గడగడా త్రాగేసి గ్లాసు కింద పెట్టాడు. రుమాలుతో మూతి తుడుచుకుంటూ చెప్పాను "రెండురోజుల నుంచి ఢిల్లీలో కిసాన్ ర్యాలీ నిర్వహిస్తున్నారుట. దేశం నలుమూలల నుండి వేల సంఖ్యలో ఇక్కడికి వచ్చారుట. ముందుగా బుక్ చేసుకున్నా అవన్నీ కాన్సిల్ చేసేసి వచ్చినవారికి రూమ్స్ ఎలాట్ చేసారుట. అలా అని పైనుంచి ఆర్డర్స్ వచ్చాయిట. కాళిబాడి యేకాదు, చాలా హోటల్స్ కూడా జనంతో కిటకిటలాడుతున్నాయిట. మీరు కట్టిన డబ్బు కావాలంటే ఎల్లుండి రండి అంటున్నారు" అని చెప్పాను.

బెనర్జీ మాటలు వింటుంటే ట్రైన్‌లో మాతోపాటు వచ్చిన జనం గుర్తుకొచ్చారు నాకు. రిజర్వేషన్ బోగీల్లోకి కూడా దూరిపోయి బాత్‌రూమ్స్ దగ్గర, రెండు బెర్త్‌ల మధ్యన, ఎక్కడ చోటు దొరికితే అక్కడ కూర్చుని, పడుకుని వచ్చారు. ఇంతమంది జనం ఎందుకు వస్తున్నారా? అనుకున్నాను. ఢిల్లీలో ఏర్పాటు చేసిన కిసాన్ ర్యాలీ కోసం అన్నమాట. ముందుగా రూమ్స్ బుక్ చేసుకున్నాము అని ధీమాగా వున్నాము. ఇప్పుడు రూమ్స్ వెతుక్కోవాలి.

"రాజ్! ఈ చలిలో మనం అంత దూరం వెళ్లడం అనవసరం అనిపిస్తోంది. ఎంతలేదన్నా స్టేషన్ నుంచి కాళిబాడికి గంట ప్రయాణం. ఈ లగేజ్ అంతా టాక్సీలో తీసుకుని వెళ్లడం, మళ్లీ తీసుకుని రావడం అనవసరపు ఖర్చు. పోనీ అక్కడే ఏదైనా హోటల్‌లో రూమ్ తీసుకుందామంటే స్టేషన్‌కి చాలా దూరం. అయినా అక్కడ దగ్గర్లో మంచి హోటల్స్ ఉన్నాయో, ఉన్నా ఖాళీగా ఉన్నాయో లేదో ఎవరికి తెలుసు? అందుకే ఈ హోటల్‌లోనే రూమ్స్ ఉన్నాయేమో కనుక్కుందాము. ధర ఎక్కువైనా ఇక్కడే తీసుకుంటే మంచిదేమో అని అనిపిస్తోంది. నువ్వేమంటావు?"

బెనర్జీ అన్నది నిజమే. అనవసరంగా అటు ఇటూ తిరగడం వలన శ్రమ, అనవసరపు ఖర్చు తప్పించి ఇంకేమీ ప్రయోజనం ఉండదు.

"సరే! రూమ్స్ ఈ హోటల్‌లోనే తీసుకుందాము" అన్నాను.

రిసెప్షన్‌లో కూర్చున్న లావుపాటి వ్యక్తి మా ఇద్దరి సంభాషణని వింటున్నాడు. మమ్మల్ని తీసుకుని వచ్చిన అతను ఒక మూల కూర్చున్నాడు.

"కాళిబాడిలో రూమ్స్ లేవంట. కిసాన్‌ర్యాలీకి వచ్చిన మనుషులతో నిండిపోయాయిట. మీ హోటల్‌లో రెండు రూమ్స్ ఖాళీగా ఉంటే మేము ఇక్కడే ఉంటాము" అడిగాడు బెనర్జీ లావుపాటి వ్యక్తిని.

అతను రెండు క్షణాలు తటపటాయించి "సారీ సార్! డబుల్‌రూమ్స్ ఏవీ ఖాళీగాలేవు. ఈరోజు సాయంత్రానికి ఖాళీ అవుతాయి. అయితే మీరు నలుగురు కలసి వచ్చారు. ఈరోజుకి కొంచెం ఎడ్జెస్ట్ అయిపోతే రేపు ఉదయం మీకు సెపరేట్ రూమ్స్ ఇస్తాను. అసలు ఈ సమయంలో సాధారణంగా రూమ్స్ ఖాళీగానే ఉండేవి. కిసాన్ ర్యాలీ కారణంగా అన్ని హోటల్స్‌కి డిమాండ్ పెరిగిపోయింది. అయినా మీ నలుగురికి ఆ రూమ్ సదుపాయంగా వుంటుంది. ఈ హోటల్ సిటీ మధ్యలో ఉంది. ఎక్కడికి వెళ్లాలన్నా బస్ సదుపాయం ఉంది. అలాగే మా హోటల్‌కి సంబంధించి ట్రావెలింగ్ ఏజెన్సీ కూడా ఉంది. మీరు ఎక్కడికి కావాలంటే అక్కడికి టాక్సీలో తిరగవచ్చు. అలాగే మీరు షాపింగ్ చేయాలనుకుంటే ఆ డ్రైవర్ దగ్గరుండి ఏ వస్తువులు ఎక్కడ చవుగ్గా దొరుకుతాయో, ఏది ఎలా బేరం ఆడాలో అన్నీ వివరంగా మీకు చెబుతాడు. ఈ సిటీలో తెలిసినవారు లేకపోతే అనవసరంగా మోసపోతారు" ఇలా రెండు మూడు ఉదాహరణలతో తమ హోటల్ ఎంత మంచిదో చెప్పేసరికి వెంటనే నలుగురం ఈ హోటల్‌లోనే ఉండడానికి నిర్ణయించుకున్నాము.

రూమ్ బాయ్ మా లగేజ్ అంతా తీసుకువెళ్లి మూడవ అంతస్థులో ఉన్న పెద్ద గదిలో పెట్టాడు. రెండు డబుల్ కాట్స్, ఒక టేబుల్, రెండు కుర్చీలు, డస్ట్ బిన్, బాత్రూమ్‌లో గీజరు... అంతా బాగానే వుంది. కానీ అద్దె మాత్రం రోజుకి వెయ్యి రూపాయలు. అదే కాళిబాడిలో అయితే ఒక రూమ్‌కి నూరు రూపాయలు అద్దె ఇస్తే సరిపోయేది.

"కాళిబాడిలో వుంటే ఎంచక్కాగా మిగిలిన డబ్బుతో పట్టుచీర కొనుక్కునే దాన్ని. ఛ్ ఏం చేస్తాం" అంది రమ్య చిన్నగా నవ్వుతూ.

"భార్యామణిగారూ! పట్టుచీర కావాలని డైరెక్ట్‌గా చెప్పొచ్చుకదా. అయినా నువ్వడిగితే పట్టుచీరేమిటి? కొండమీది కోతినైనా క్షణాల్లో తెచ్చి నీ ముందు ఉంచుతాను. దేవిగారు ఆజ్ఞ ఇవ్వండి."


"పట్టుచీర కావాలంటే బజారుకెళ్లి కొనుక్కోవాలి. రెండోది మాత్రం నా ఎదురుగానే ఉందికదా. మళ్లీ కొండెక్కి తేవడం ఎందుకు?" మొహం అమాయకంగా పెడుతూ అంది రమ్య.

"ఏయ్... నన్ను కోతి అంటావా? మొగుడ్ని పట్టుకుని కోతి అన్నావంటే కళ్లు పోతాయి. అయినా ఆడవాళ్లకి మొగుడంటే అస్సలు భయం, భక్తి లేకుండా పోతోంది. ఉండు మా అత్తగారితో చెబుతాను"

"నేను నా నోటితో అన్నానా... మీరే మీ గురించి అలా అనుకుంటున్నారు. అందులో నా తప్పేం వుంది. అయినా మీ బామ్మగారు నాకు చెప్పారులెండి.

## మెదడువ్యాధులు

మైగ్రెయిన్, మూర్ఛ, పిచ్చి, అల్జీమర్స్, పార్కిన్సన్, సెరోసిస్ వంటి అనేక మెదడు సంబంధిత వ్యాధులతో ప్రపంచంలో 100 కోట్ల మంది బాధపడుతున్నారని, ప్రతియేటా 68లక్షలమంది చనిపోతున్నారని ప్రపంచ ఆరోగ్యసంస్థ ఇటీవల పేర్కొంది. వీరిలో 65యేళ్ళ పైబడిన వాళ్ళు ఎక్కువట. కొన్ని ఆఫ్రికా దేశాల్లో ఉమ్మి వల్ల మూర్ఛ అంటువ్యాధి




అవుతుందన్న మూఢనమ్మకం కూడా ఉందని, ఏవ్యాధికైనా సమయానికి చికిత్స జరగకపోవడమే అసలు సమస్యని ఆ సంస్థ పేర్కొంటోంది. గతంలో ఆఫ్రికా దేశాలలో ఎక్కువమంది రోగులుండేవారని ఇప్పుడు జీవితకాల పరిమితి పెరగడంతో అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా ఈ వ్యాధి పీడితులు పెరిగారట.

## వింత కేసు

రష్యాలో పిల్లలు పుట్టిన వెంటనే ఒక రిజిస్ట్రేషన్ నెంబర్ని ఇస్తారు. తన ఆడబిడ్డకి 666 నెంబర్ ఇచ్చారని 33 ఏళ్ళ నటాలియా సెరిపోవా ప్రతిఘటించి నెంబరు మార్చమంది. ఎందుకంటే మత విశ్వాసం ప్రకారం ఈ నెంబర్ సైతానుకి వర్తిస్తుంది. అందుకని ఎవరూ ఎక్కడా దేనికీ ఆ నెంబర్ని వాడరు. తన ప్రార్థనని అధికారులు లెక్కచేయలేదని వాళ్ల మీద ఆమె కేసు వేసిందిట.

-విమలారామం

మీరు చిన్నప్పుడు చెట్లమీద నుంచి గోడమీద నుంచి దూకడం, పక్కింట్లోంచి దొంగతనంగా నేరేడువళ్లు, జామకాయలు తేవడం చూసి మీమ్మల్ని అల్లరి కోతి అని అందరూ పిలిచేవారుటకదా. మన పెళ్లయిన రోజే ఈ సంగతి తెలిసింది. అయినా మీ మొత్తం జీవిత చరిత్రలో ఇది చాలా చిన్న భాగం మాత్రమేకదా'' ఉడికిస్తూ అంది రమ్య.

"వామ్మో! ఒక్కరోజులో నా హిస్టరీ అంతా చెప్పేసావా బామ్మా! ఇక రమ్య నన్ను రోజూ ఏడిపించుకుని తింటుంది. టూరు నుంచి రాగానే నీ పని చెబుతాను'' మనస్సులోనే బామ్మని తిట్టుకున్నాను. నా ఆలోచనల్లో నేనుండగానే స్నానం చేసి వస్తానంటూ రమ్య బట్టలు తీసుకుని బాత్రూమ్‌లోకి దూరింది.

***

నలుగురం తయారై హోటల్ చేతక్ నుంచి బయటపడేసరికి ఉదయం తొమ్మిదైంది. ఎదురుగా వున్న రెస్టారెంట్‌లో టిఫిన్ చేసి హోటల్ ఏర్పాటు చేసిన టాక్సీలో సైట్ సీయింగ్‌కి బయలుదేరాము. రాష్ట్రపతి భవన్‌లోని మొగల్ గార్డెన్స్ చూసాము. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి పదిహేను నుంచి మార్చి పదిహేనువరకు మాత్రమే మొగల్ గార్డెన్స్‌ని చూడడానికి అనుమతిస్తారు. పార్లమెంటు భవనం, లాల్‌ఖిల్లా...మొదలైనవి అన్నీ చూసి హోటల్‌కి వచ్చేసరికి రాత్రి ఎనిమిది అయింది. రాజధానిని చూస్తున్నాననే ఆనందం నాలో ఉరకలు వేస్తున్నది. ఎన్నో ఏళ్ళ కల ఈ రోజు తీరింది. మధ్యాహ్నం లంచ్ కూడా చేయకుండా నలుగురం చాలా ఉత్సాహంగా తిరిగాము.

"రూమ్స్ ఖాళీ అయ్యాయా?'' బెనర్జీ కౌంటర్ దగ్గరవున్న లావుపాటి వ్యక్తిని అడిగాడు.

ఆడవాళ్లిద్దరూ వోపిక లేనట్లు అక్కడే సోఫాలో కూర్చున్నారు.

అతను కొంచెం ఇబ్బందిగా మొహం పెట్టాడు. తరువాత నెమ్మదిగా "సారీ సార్! ఈ రోజు రూమ్స్ ఖాళీ చేస్తానన్నవారు ఇంకా రెండురోజులు ఢిల్లీలో వుంటారట. ప్లీజ్ మీరింక రెండురోజులు ఆ రూమ్‌లో అడ్జెస్ట్ అయిపోండి. నేనెంతో ట్రై చేసాను. కానీ మీకు సహాయం చేయలేకపోతున్నాను సార్''

అతను అంతగా చెబుతుంటే ఇంక మేము చేయగలిగింది ఏముంది? అయినా ఈ రెండురోజుల కోసం మళ్లీ రూమ్ మారడం ఎందుకు? బయటకు వచ్చిన తరువాత ఖర్చు కోసం ఆలోచించకూడదు.

"సర్లెండి... అడ్జెస్ట్ అయిపోతాము''

నలుగురం అలసటగా మూడంతస్థులు ఎక్కి మా రూమ్‌కి చేరుకున్నాము.

***

తరువాత రెండురోజులు రెండు క్షణాల్లా గడిచిపోయాయి. ఒక మంచి చారిత్రాత్మక స్థలాన్ని చూసామన్న తృప్తి మాకందరికీ కలిగింది. ఆరోజే మా తిరుగు ప్రయాణం. హోటల్ రూమ్ బిల్ సెటిల్ చేయాలి. నేను, బెనర్జీ రిసెప్షన్‌కి వెళ్లడానికి బయటకొచ్చాము. సన్నగా, గెడకర్రలా ఉన్న వ్యక్తి ఆ కారిడార్‌లో ఓ మూల కూర్చుని ఎవరితోనో ఫోనులో మాట్లాడుతున్నాడు.

కాళిబాడి పేరు అతని మాటల్లో వినపడగానే అప్రయత్నంగా మేమిద్దరం నిలబడిపోయాము. అతని సంభాషణ వింటున్నాము.

"హల్లో... అవునండీ ఇది కాళిబాడీయే. సారీ సార్. రూమ్స్ అన్నీ నిండిపోయాయి. ఆ...కిసాన్ ర్యాలీ... మమ్మల్ని ఏం చేయమంటారు...'' ఇలా సాగుతోంది. మాకు విషయం కొంచెం కొంచెం అర్థమవుతోంది. గబగబా క్రిందకి వెళ్లాము. కౌంటర్ దగ్గర లావుపాటి వ్యక్తి. ఎదురుగా ఇద్దరు మగవారు ఫోన్‌లో మాట్లాడుతున్నారు. డైరీలోంచి ఒక పేపరు తీసి ఏవో వివరాలు చెబుతున్నాడు. రిక్వెస్టు చేస్తున్నాడు. ఆ రోజు మమ్మల్ని తీసుకొచ్చిన ముసలతను బయట నిలబడి ఉన్నాడు. ఇప్పుడు విషయం పూర్తిగా అర్థమయింది. వచ్చిన కస్టమర్స్‌ని ఇంకొకరి దగ్గరకు వెళ్లనివ్వకుండా దొంగ నెంబర్ డయల్ చేస్తున్నారు. తమ వ్యక్తులచేతే రూమ్స్ లేవని చెప్పిస్తున్నారు. ఎంత గొప్పగా ప్లాన్ వేసారు? ఢిల్లీలో అడుగుపెట్టగానే మేము మోసపోయాము. మా అనుమానం పూర్తిగా తీర్చుకోవడానికి దూరంలోవున్న ఎస్‌టిడి బూత్‌కి వెళ్లి కాళిబాడికి ఫోన్ చేసాము.


బెనర్జీ వివరాలు చెప్పగానే "అయ్యో! ఆ రూమ్స్ మీ పేరుమీదే బుక్ అయి ఉన్నాయి. అయినా ముందుగా రిజర్వు చేసుకున్నవి ఇంకెవరికి ఎందుకు ఇస్తాము? కిసాన్ ర్యాలీకి సంబంధించిన వ్యక్తులు ఎవరూ ఇక్కడ దిగలేదు. అయినా ఇలాంటి ర్యాలీకి వచ్చిన జనం ఎవరూ హోటల్స్‌లో దిగరు. వారికి వేరే వసతి సదుపాయం ఏర్పాటు చేస్తారు. మిమ్మల్ని ఎవరో బాగా మోసం చేసారు'' అన్నాడు బెంగాలీలో.

ఢిల్లీ బాబుల ఘరానా మోసం అర్థమయింది. మూడువందల ఖర్చుకి మూడువేలు క్షవరం అయింది. అయినా ఇప్పుడు చేసేదేమీలేదు. 'అయ్యయ్యో జేబులు ఖాళీ ఆయనే...' అనుకుంటూ వెనుదిరిగాము.

★

## ఫెంగ్‌షూయి

'ఫెంగ్‌షూయి' అనేది చైనా వారి యోగాభ్యాసంలాంటిది. దీని సాధనతో మనిషి మానసిక ఆరోగ్యాన్ని సంపాదిస్తాడని, పంచభూతాల్ని అదుపులో పెట్టుకోగలుగుతాడని వారి నమ్మకం. ఆసాధనలో కర్ర కూడా తోడుండాలిట. వెదురు కర్రయితే ఉత్తమం అంటారు వారు. అది ఆయుర్దా



యాన్ని, ఆరోగ్యాన్ని పెంచుతుందిట. అలాగే మనిషికి ఉపయోగించే చెట్లు, మొక్కలు చాలా ఉన్నాయి. వీటిలో పసుపుపచ్చని పూలు పూసేవి. మందుల్లోకి పనికి వచ్చేవి. పళ్ళునిచ్చేవి తోటలో ఉంచుకోవాలిట. వాటి వల్ల మానసిక, శారీరక ఆరోగ్యాలు బాగా ఉంటాయని వారి విశ్వాసం.

## అమెరికా ఏకైక రాణి

అమెరికా సంయుక్త రాష్ట్రాలలో 50వ రాష్ట్రంగా 1959లో చేరిపోయినప్పుడు హవాయి ద్వీపాలను పాలిస్తుండేది. క్వీన్ విడియా విలియూకాలాని. అంటే ఆమె హవాయికి ఆఖరి రాణేకాదు అమెరికాకి ఏకైక రాణిగా చరిత్రలోకెక్కింది.

-విమలారామం